క్లుప్తంగా

సజ్జలను కలిసిన ఆరోగ్య మిత్రల సంఘ నాయకులు


సజ్జలను కలిసి తమ సమస్యలు వివరిస్తున్న రాష్ట్ర నాయకులు

పెద్దదోర్నాల: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని ఆరోగ్యమిత్రల రాష్ట్ర సంఘం నాయకులు బుధవారం కలిశారు. అమరావతిలోని ఆయన కార్యాలయంలో కలిసిన నాయకులు తమ సమస్యలను సజ్జలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు అప్కాస్ క్యాటగిరీ 1లో మీకే కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌ను సైతం కలిసి తమ సమస్యలను వివరించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యమిత్ర దళిత, గిరిజన యూనియన్ అధ్యక్షుడు మాచర్ల బుజ్జి, రాంబాబు, కిరణ్‌కుమార్ ఉన్నారు.

గురుకుల విద్యార్థుల సత్తా

యర్రగొండపాలెం: ఒంగోలులోని డీఆర్ఆర్ఎం హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో అథ్లెటిక్స్ విభాగంలో స్థానిక గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. వీరిని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం సామ్యూల్‌జాన్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్.బ్రహ్మనాయక్, హెచ్.రామానాయక్, కె.శ్రీనివాసులు అభినందించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కురిచేడు: పదో తరగతి విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా అందజేసిన స్టడీ మెటీరియల్‌ను జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. స్థానిక అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా 17 ఏళ్లుగా స్టడీమెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలనే ఉద్దేశంతో స్టడీమెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పడమరవీరాయపాలెం పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు ఊట్ల వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పీవీ రమణ పాల్గొన్నారు.


2,647 విద్యుత్ సర్వీసుల తనిఖీ

పొదిలి: విద్యుత్ శాఖ పొదిలి సెక్షన్‌లో 2,647 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేసినట్లు దర్శి డీఈ కరీం తెలిపారు. బుధవారం రాత్రి విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కరీం మాట్లాడుతూ 15 గ్రామాలను సందర్శించినట్లు పేర్కొన్నారు. ఆ గ్రామాల్లో 2,647 సర్వీసులను తనిఖీ చేశామన్నారు. వాటిలో డైరెక్ట్ ట్యాపింగ్ 3 సర్వీసులు ఉన్నాయని, అదనపు లోడ్ సర్వీసులు 14 ఉన్నాయని, వీటికి రూ.47 వేల జరిమానా విధించామని తెలిపారు. తనిఖీల్లో దర్శి, పొదిలి, చీమకుర్తి, దర్శి ఏడీలు శ్రీనివాసరెడ్డి, పిచ్చయ్యలు, ఏఈలు, ఓఅండ్ఎం స్టాఫ్, విజిలెన్స్ డీఈ శ్రీనివాసరావు, ఏడీఈ, లైన్‌మెన్ కాశిరెడ్డి, ఎల్ఐ నారాయణరెడ్డి, ఎల్ఎల్ఎం, జేఎల్ఎం పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగాలకు ఎంపిక

మార్కాపురం: రైల్వే ఉద్యోగాలకు మార్కాపురం వాసులు ఎంపికయ్యారు. మంగళవారం రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో మార్కాపురం పట్టణానికి చెందిన దూదేకుల నాగుర్‌బాషా, షేక్ రియాజ్‌లు సికింద్రాబాద్ జోన్‌లో సీనియర్ కమర్షియల్ టికెట్ క్లర్క్‌లుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని విద్యావేత్తలు కె.కాశిరెడ్డి, ఎస్‌కే జిలానీ తదితరులు అభినందించారు. కష్టపడి చదివి తాము ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. నిపుణులైన అధ్యాపకుల సూచనలు అందించేందుకు తనకు ఎస్‌బీఐ ఉద్యోగి కాశిరెడ్డి సహకరించారని నాగుర్‌బాషా తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, ఏవో

తర్లుపాడు: మండలంలోని మీర్జపేట రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. వ్యవసాయాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ-క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులంతా కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవచ్చన్నారు. ధాన్యం అమ్ముకోదలచిన రైతులు ముందస్తుగా రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సాధారణ రకం క్వింటా రూ.2040, గ్రేడ్ ఏ రూ.2060 మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యంను మాత్రమే కొనుగోలు చేస్తారని చెప్పారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, సర్పంచ్ కాశయ్య, ఎంపీటీసీ పార్వతి రమేష్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, సీఈవో కాశయ్య, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ ప్రసాద్, వీఏఏ సావిత్రి పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

- హాజరైన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి

మార్కాపురం టౌన్: ముందస్తు సంక్రాంతి ఉత్సవాలను మార్కాపురం పట్టణంలోని వివిధ పాఠశాలల్లో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. వాసవీ విద్యానికేతన్‌లో జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలు ప్రిన్సిపాల్ రంగయ్య అధ్యక్షతన జరిగాయి. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీకగా సంక్రాంతి పండగను జరుపుకుంటారన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక, మాజీ కౌన్సిలర్ చిర్లంచెర్ల లీలావతి, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ లీడర్‌లు గోళ్ల వరలక్ష్మి, సూరె ఉమాదేవి, చాటకొండ రాధ మాట్లాడారు. అనంతరం విద్యార్థినులు అష్టలక్ష్మీదేవి అలంకరణ ఆకట్టుకుంది. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఏవో రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

సాయి వికాస్‌లో..

నెహ్రూబజారులోని ఓం సాయి వికాస్ విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు కరస్పాండెంట్ పీవీ శ్రీనివాసరావు అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులు భోగి మంటలు వేసి పొంగళ్లు వండారు. చిన్నారులకు భోగిపండ్లు పోసి గోదాదేవి పూజలు చేశారు. కమలా సీబీఎస్ఈ పాఠశాలలో పాఠశాల, హైస్కూల్‌లో కరస్పాండెంట్ పి.పవన్‌కుమార్ అధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ ఎస్.షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు. అరవింద స్కూల్లో కరస్పాండెంట్ సి.వాణి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి, సంక్రాంతి, కనుమ ప్రత్యేక పండగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

తాళ్లూరు: స్థానిక ఏబీసీ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఎంఎస్‌వీ నాగార్జునరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ వలి, సర్పంచులు మేకల చార్లెస్ సర్జన్, వలి, పీఎస్ శ్రీకాంత్‌రెడ్డిలు, కోప్షన్ మెంబర్ కరిముల్లా, వైద్యాధికారి ఖాదర్‌మస్తాన్‌బీ, ఎస్ఐ నరసింహారావు, రిటైర్డు ఉద్యోగుల సంఘ జిల్లా సంయుక్త కార్యదర్శి ఐ. వెంకటరెడ్డి, ఉప సర్పంచి కాశిరెడ్డి, యాడిక శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం వెంకటేశ్వరరావు, డైరెక్టర్ కాలేషాబాబులు జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలు ప్రారంభించారు. పండగల ప్రాధాన్యతను నేటి తరాలు తెలుసుకోవాల్సిన ఆవశ్యకతను వక్తలు వివరించారు. భోగి మంటలు వేశారు. చిన్నారులకు భోగి పండ్లతో తలంటు స్నానం చేయించారు. హరిదాస్‌ల వేషంలో చిన్నారులు అలరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించి పలు నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ముండ్లమూరు: సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని వేదా ఫార్మసీ కళాశాల, ఆదర్శ పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులు సంక్రాంతి ముగ్గులు వేశారు. వేదా ఫార్మసీ కళాశాలలో ఆటల పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు కళాశాల సిబ్బంది బహుమతులు అందజేశారు. హరిదాసు వేషధారణలో విద్యార్థులు అలరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, వేదా కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకరరావు, అద్దంకి ఆరోగ్య కేంద్రం ఫార్మసిస్టు మంత్రూ నాయక్, ఉపాధ్యాయులు శ్రీవిద్య, తులసి, సుజాత, శివమణి పాల్గొన్నారు.

దర్శి: స్థానిక గౌతమి గ్రామర్ స్కూల్లో బుధవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు హాజరయ్యారు. విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం వారికి ఘన స్వాగతం పలికారు. వెంకాయమ్మ కట్టెల పొయ్యిపై పొంగలి వండింది. శివప్రసాద్‌రెడ్డి భోగి మంటలు వేసి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. విద్యార్థులు వేసిన ముగ్గులు ఆకర్షించాయి.

దొనకొండ: మండలంలోని ఇండ్లచెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణం ముగ్గులతో కళకళలాడింది. బాలికలు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు భోగి పండ్లు చల్లారు. డి.చంద్రిక, కె.నాని, కె.శ్రావణి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు ఐ.నళిని, ఉపాధ్యాయ సిబ్బంది బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు జి.సరిత, బి.వెంకటేశ్వర్లు, పి.సత్యనారాయణ, బి.అనిత, వీవీ సుకన్య, జీవీఎస్ పుణ్యవతి పాల్గొన్నారు.


పొంగలి వండుతున్న బూచేపల్లి వెంకాయమ్మ


భోగి మంటలు వేస్తున్న మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు


వేదా ఫార్మసీ కళాశాలలో..


భోగి మంట వేసిన విద్యార్థులు

జగనన్న కాలనీలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి

- ఇడుపూరులో విద్యుద్దీకరణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం: జగనన్న కాలనీల్లో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. పట్టణ వాసుల కోసం కేటాయించిన ఇడుపూరు- 3 లేఅవుట్‌లో 3 కోట్ల రూపాయలతో పూర్తి చేసిన విద్యుద్దీకరణ పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో జగనన్న కాలనీలు ఏర్పాటు చేశారని, ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందని, స్థలాలు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల వెంటనే కట్టుకోవాలని సూచించారు. కాలనీలో రోడ్లు, వీధి లైట్లు, డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీలు మోడల్ టౌన్‌లుగా భవిష్యత్‌లో మారతాయన్నారు. పేదలందరూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటారన్నారు. పేదల సంతోషమే ఆయన లక్ష్యమని చెప్పారు. అనంతరం కాలనీలో పర్యటించి ఇంటి నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. డీఈ శ్రీయానాయక్ మాట్లాడుతూ మూడు కోట్ల రూపాయలతో లేఅవుట్‌లో ప్రతి ఇంటికి విద్యుత్ సౌకర్యం కల్పించామని, 31 ట్రాన్స్‌ఫార్మర్‌లు బిగించామని, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, జెడ్పీటీసీ బాపన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ డీఈ పవన్‌కుమార్, విద్యుత్ ఈఈ నాగేశ్వరరావు, కమిషనర్ గిరికుమార్, ఇడుపూరు సర్పంచ్ వెన్నా మహేశ్వరి, విద్యుత్ ఏఈ సుబ్బారాయుడు, కన్‌స్ట్రక్షన్ ఏఈ మురళీమోహన్, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కష్టపడి పని చేసే వారే గృహ సారథులు


పొదిలి గృహసారథుల ఎంపికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


కొనకనమిట్ల నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

- 2024లో విజయమే లక్ష్యంగా పని చేయాలి
- అందరం కలిసి సీఎంగా మళ్లీ జగనన్నను ఎన్నుకుందాం..
- సమావేశంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: వైఎస్సార్ సీపీ కోసం అహర్నిశలూ కష్టపడి పని చేసే వారినే గృహసారథులుగా ఎంపిక చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పొదిలి వివేకా నంద డిగ్రీ కాలేజీలో పొదిలి, కొనకనమిట్ల మండలాలకు చెందిన పార్టీ శ్రేణులతో గృహసారథుల ఎంపికపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులను ఏర్పాటు చేసిందన్నారు. ఇక నుంచి సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు గ్రామ, వార్డు కమిటీ అధ్యక్షులు కలిసి సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందన్నారు. ఈ ముగ్గురు ప్రతి కుటుంబాన్ని కలిసి చేసిన పనులు, చేకూరిన లబ్ధిని అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. గృహసారథులుగా ఎంపిక చేసే వారు నివాసం ఉంటున్న 50 గృహాల పరిధిలో ఉండాలన్నారు. అంతేగాక గృహ సారథులందరికి స్మార్టు ఫోన్ కచ్చితంగా ఉండాలని చెప్పారు. గృహసారథుల్లో ఒక పురుషుడు, ఒక మహిళ ఉండేలా చూసుకోవాలన్నారు. సచివాలయం పరిధిలోని ముఖ్య నాయకులంతా కలిసి సమన్వయంతో మూడు రోజుల్లో గృహసారథులను పూర్తి చేయాలని చెప్పారు. అంతేగాకుండా 2024 ఎన్నికలు విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. అందరూ కలిసి కట్టుగా పని చేసి మళ్లీ సీఎంగా జగనన్నను చేసుకుందామని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. పొదిలి మండల నాయకులు, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కసిరెడ్డి రమణారెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, షేక్ నూర్జహాన్‌బేగం, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ కన్వీనర్లు జి.శ్రీనివాసులు, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు గుజ్జుల రమణారెడ్డి, యక్కలి శేషగిరిరావు, గూడూరి వినోద్, మూదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షుడు కొత్తపల్లి బ్రహ్మారెడ్డి, కొనకనమిట్ల ఎంపీపీ ఎం.మురళి, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, కాముసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల గురువారెడ్డి, తాతిరెడ్డి చిన వెంకటరెడ్డి, ముల్లా జాకీర్ పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదేశించారు. స్థానిక ఆయన వ్యక్తిగత కార్యాలయంలో ఆర్డీఓ విశ్వేశ్వరరావు, ఇతర రెవెన్యూ అధికారులతో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి మాట్లాడుతూ భూ సర్వేలు ఎంతవరకు పూర్తయ్యాయి? పూర్తి స్థాయి సర్వే ఎన్ని రోజులు పడుతుందనే అంశాలపై చర్చించారు. అందుకు సంబంధించిన సమస్యలు అధిగమించేందుకు అన్నీ విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. అసైన్‌మెంట్ కమిటీలు ఇచ్చే ఫిర్యాదులు తప్పనిసరిగా స్వీకరించాలన్నారు. అర్జీదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. భూ సమస్యల్లో ఇబ్బందులు ఉంటే అసైన్‌మెంట్ కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి కలిసి కట్టుగా వాటిని అధిగమించేందుకు కృషి చేద్దామని చెప్పారు. తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీని సందర్శించిన సబ్ కలెక్టర్


జగనన్న కాలనీని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ సేధు మాధవన్

పెద్దదోర్నాల: మండల పరిధిలోని హసానాబాద్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న కాలనీని సబ్ కలెక్టర్ సేధు మాధవన్ బుధవారం పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీఆర్వోలు, సర్వేయర్ల సమావేశంలో పాల్గొన్నారు. కొందరు వీఆర్వోలు తమ పని తీరును మెరుగుపర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్


వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

కురిచేడు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని దర్శి శాసనసభ్యుడు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని అవులమంద పంచాయతీ పరిధి నాంచారపురం, రామాంజనేయ కాలనీలో ఆయన బుధవారం రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. రామాంజనేయకాలనీలో సీసీ రోడ్లు, విద్యుత్, నివేశన స్థలాలు ఇవ్వాలని కోరారు. నాంచారపురంలో ఇళ్లు మంజూరు చేయించాలని కోరారు. అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి ఆదేశించారు. అయనకు రామాంజనేయకాలనీలో మహిళలు హారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట రాష్ట్ర ఫిషరీస్ అడ్వైజర్ షేక్ సైదా, దర్శి ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, వైస్ చైర్మన్ కేసనపల్లి నాగేశ్వరరావు, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, బెల్లం చంద్రశేఖర్, మేరువ సుబ్బారెడ్డి, బుల్లెం వెంకట నర్సయ్య, చిన్నపెద్దయ్య, వైవీ సుబ్బయ్య, కండె గంగయ్య, వేమా ఆంజనేయులు, కల్లూరు, పెద్దవరం సర్పంచ్‌లు నక్కా రామకృష్ణ, మారెళ్ల కాశీ చెన్నకేశవులు, గొట్టిపాటి బాలకోటయ్య పాల్గొన్నారు.

ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించాలి


ఆక్రమణదారులతో మాట్లాడుతున్న అధికారులు

కంభం: స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉన్న ఆక్రమణలు రెండు రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించాలని ఎస్ఐ నాగమల్లేశ్వరరావు బుధవారం ఆక్రమణదారులను హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు బస్టాండ్ ఆవరణలో ఉన్న ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఆక్రమణదారులు తమ ఆక్రమణలు తొలగించని పక్షంలో తామే ఆక్రమణలు తొలగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఈఓఆర్డీ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

దర్శి: నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని పీడబ్ల్యూడీ వర్క్‌షాప్స్ అండ్ కెనాల్ వర్కర్స్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరావు కోరారు. ఎన్ఎస్పీ కార్యాలయంలో ఓ అండ్ ఎం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు బుధవారం వినతి అందజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ కెనాల్ పనులు చేసేందుకు 1500 మంది అవసరం కాగా ప్రస్తుతం 400 మంది మాత్రమే పని చేస్తున్నారని చెప్పారు. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, ఇంక్రిమెంట్‌లు, అరియర్స్, మెడికల్, రవాణాభత్యం, జీపీఎస్ లోన్‌లు, ఏపీజీఎల్ఐ లోన్‌లు, పండగ అడ్వాన్స్‌లు, యూనిఫాం, డెత్ క్లెయిమ్‌లు విశ్రాంత ఉద్యోగుల అనేక రకాలైన బిల్లులు చెల్లింపులకు ఆదేశాలివ్వాలని కోరారు. ఖాళీ పోస్టులను విద్యార్హతల ఆధారంగా సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ముండ్లమూరు మండల వైస్ ప్రెసిడెంట్ పి.నరసింహాలు, సెంట్రల్ కమిటీ సెక్రటరీ టి.వెంకయ్య, వైస్ ప్రెసిడెంట్ రసూల్ ఖాన్ పాల్గొన్నారు.

ఎరువుల షాపులు ఆకస్మిక తనిఖీ

పెద్దారవీడు: మండలంలో గొబ్బూరు గ్రామంలో ఎరువుల షాపులను మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏడీఏ మాట్లాడుతూ ఎరువుల షాపుల తనిఖీలో భాగంగా ఒక షాపులో ఎరువులు, పురుగుల మందులు రికార్డుల ప్రకారం నిల్వ ఉండాల్సిన దాని కంటే ఎక్కువగా రూ.1,10,000 విలువైన మందులు ఉన్నాయని, వాటిని విక్రయించకుండా సీజ్ చేశామని తెలిపారు. దేవరాజుగట్టు ఆర్బీకే పరిధిలో ఎస్ కొత్తపల్లె గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. మినుము పంటను వ్యవసాయాధికారులు పరిశీలించారు. పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలు, కలుపు నివారణ గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి బుజ్జిబాయి, వీఏఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వేమన పద్యాలపై అవగాహన పెంచాలి

గిద్దలూరు రూరల్: వేమన పద్యాలపై విద్యార్థులకు అవగాహన పెంచాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, సంఘ సేవకులు బీఎస్ నారాయణరెడ్డి అన్నారు. ఈ నెల 19న వేమన పద్యాలపై ట్యాలెంట్ టెస్ట్ నిర్వహణపై పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఆయన ఉపాధ్యాయులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సామాజిక స్పృహ కలిగిన వేమన పద్యాల గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్యాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విజేతలకు అందజేయాల్సిన బహుమతులను ముందుగానే ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. వేమన సేవా సమితి అధ్యక్షుడు పి.హనుమంతారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, అనూరాధ, ఉపాధ్యాయులు ధనలక్ష్మి పాల్గొన్నారు.

గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

కొమరోలు: ప్రతి ఒక్కరూ గెలుపోటములు సమానంగా తీసుకుంటూ క్రీడల్లో ముందుండాలని జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో బుధవారం గిద్దలూరు తాలూకా టెన్నీస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ఎస్ఐ ఎ.సుబ్బరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

చేపల చెరువుకు వేలంపాట

తాళ్లూరు: తురకపాలెం మైనర్ ఇరిగేషన్ చెరువులో చేపలు వేసి పెంచుకునేందుకు బుధవారం గ్రామ పంచాయతీ వద్ద బహిరంగ వేలం నిర్వహించారు. అద్దంకి మండలం గుర్రవారిపాలెం గ్రామానికి చెందిన ఉయ్యాల ఏడుకొండలు మూడేళ్ల కాలానికి రూ.14 లక్షలకు అధికంగా పాట దక్కించుకున్నాడు. సర్పంచి గురువారెడ్డి, ఏఓ వజ్జా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

యర్రగొండపాలెం: ఏపీ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ డైరీలను బుధవారం స్థానిక వైద్యాధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్‌ల పాత్ర గణనీయమైందని, తమ పనితనాన్ని మెరుగు పరుచుకుంటూ రోగులకు సేవలు అందించాలని అన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

బేస్తవారిపేట: చిన్ననాటి స్నేహితులు 35 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. పూర్వ విద్యార్థుల కళ్లలో ఆనందాలు వెల్లివిరిశాయి. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను కలుసుకున్నారు. బేస్తవారిపేట మండలం పిటికాయగుళ్ల జెడ్పీ హైస్కూల్లో 1987-88వ బ్యాచ్ పదో తరగతి చదివిన విద్యార్థులంతా బుధవారం పాఠశాలలో సమావేశమయ్యారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆనాటి విద్యార్థులంతా అప్పటి సంగతులు గుర్తుకు తెచ్చుకున్నారు. తాము ఉన్నత స్థానాల్లో ఉండేలా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మద్దుల సుబ్బారెడ్డి, కాల్వ శ్రీనివాసులు, ఓ.సత్యనారాయణ, పి.శివప్రసాద్, కొండా సుబ్బారెడ్డి, అల్లా బకాష్‌లను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆటపాటలతో పూర్వ విద్యార్థులు, వారి పిల్లలు కేరింతలతో పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది.

నాడు-నేడు పనుల పరిశీలన

తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు కేజీబీవీ పాఠశాలలో నాడు-నేడు పనులను స్పెషల్ ఆఫీసర్ పరమేశ్వరరావు బుధవారం పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి తరగతి గదులు పరిశీలించారు. త్వరగా నూతన నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయురాలు సరోజినికి సూచించారు. వెలుగు ఏపీఎం పిచ్చయ్య, ఏఈ శివరంగా, తదితరులు పాల్గొన్నారు.

14న ముగ్గుల పోటీలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటసత్యమాంబదేవి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 14న మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 వరకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయుడు వెంగళరావు తెలిపారు. సంక్రాంతి శోభకు సంబంధించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

వేములలో కబడ్డీ పోటీలు

ముండ్లమూరు: మండలంలోని వేములలో ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల స్థాయి తృతీయ సంవత్సరం కబడ్డీ పోటీలు గ్రామ నాయకులు, గ్రామ పెద్దల సహకారంతో నిర్వహిస్తున్నట్లు కృష్ణయాదవ్ తెలిపారు. ఈ నెల 13 నుంచి 16 వరకు నిర్వహించే పోటీలకు క్రీడాకారులు తమ జట్టు వివరాలు 600 రూపాయల ఎంట్రీ ఫీజు చెల్లించి ఈ నెల 13వ తేదీ లోపు నమోదు చేయించుకోవాలన్నారు. నూతన గ్రామ సచివాలయ ఆవరణలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.35,116 కాసు వీరబ్రహ్మం, రెండో బహుమతి రూ.20,116లను గజ్జల రామసుబ్బారెడ్డి, కుమ్మిత వెంకటరెడ్డిలు, మూడో బహుమతిని రూ.10,116లను అన్నపురెడ్డి రమణారెడ్డి, నాలుగో బహుమతిని రూ.5,116లను కుమ్మిత శ్రీనివాసరెడ్డి అందజేయనున్నారు. పూర్తి వివరాలకు 70755 67611, 82474 71083, 96660 00309, 99121 98844 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నేడు మెగా ఈవెంట్

దర్శి: పట్టణంలో కళాంజలి ఈవెంట్స్ అధ్వర్యంలో సంక్రాంతి సంబరాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాంజలి ఈవెంట్స్ ఎండీ దిడ్ల రమేష్ తెలిపారు. సంబరాల్లో భాగంగా ఉదయం 10 గంటల నుంచి ముగ్గుల పోటీలు, సాయంత్రం డ్యాన్స్, భరతనాట్యం.. వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జబర్దస్త్ టీంతో మంచి నవ్వుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యలు హాజరవుతారని చెప్పారు